APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 51 శనివారం 7 శ్రీట2026 పేజీలు 8 వెల- 5 రూ



నవంబర్ 8న 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి



3లో

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన యువ హీరో తేజ




- త్వరలో పెళ్లి పీటలెక్కనున్న యువ హీరో తేజ సజ్జా.. నవంబర్‌లో నిశ్చితార్థం, డిసెంబర్‌లో వివాహం!
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తన నిశ్చితార్థ వేడుకకు ఆహ్వానించిన తేజ సజ్జా.
- పెద్దలు కుదిర్చిన సంబంధానికే ఓకే చెప్పిన యువ హీరో.. తల్లిదండ్రులు చూసిన అమ్మాయితోనే ఏడడుగులు!

2లో

ఓబీసీ క్రీమీ లేయర్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు

- ఓబీసీ రిజర్వేషన్ల క్రీమీలేయర్ నిర్ధారణపై సుప్రీంకోర్టు స్పష్టత
- పాత నియామకాలు, పదోన్నతులు, సీనియారిటీ జాబితాలకు రక్షణ
- గతంలో పూర్తయిన ఎంపికలను తిరగరాయడానికి వీల్లేదని స్పష్టీకరణ
- ఇప్పటికే ఉద్యోగాలు పొందిన వేలాది మందికి ఊరట
- పెండింగ్ కేసులను మెరిట్స్ ఆధారంగా పరిష్కరించుకోవచ్చని సూచన


2లో

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపునకు విస్తృత ఏర్పాట్లు


2లో

- నవంబర్ 7న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- 19,885 మంది పోలీసులతో మూడు అంచెల భద్రత
- సున్నిత ప్రాంతాల్లో సీసీటీవీలు, డ్రోన్లు, బాడీ వోర్న్ కెమెరాలతో నిఘా
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా
- నవంబర్ 7న ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 365 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు
- 9,062 కౌంటింగ్ బల్లలపై ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- 11 వేల మందికి పైగా పర్యవేక్షకులు, 28 వేల మందికి పైగా సహాయకుల నియామకం
- 70.72 శాతం పోలింగ్ నమోదు.. గత ఎన్నికలతో పోలిస్తే 9.81 శాతం పెరుగుదల
- ఏడు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ ప్రశాంతంగా పూర్తి
- తొలుత పోస్టల్ బ్యాలెట్లు.. అనంతరం ఎంపీటీసీ, జెడ్పీటీసీ బ్యాలెట్ల లెక్కింపు

గుంటూరు, బాపట్ల జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన



-పొలం గట్లు, పంట బోదెలపై వెళ్తూ దెబ్బతిన్న పంటల పరిశీలన
-జిల్లెళ్లమూడి నుంచి రేటూరు వరకు కాలినడకన బాధిత రైతులతో మాట్లాడిన సీఎం
-పట్టిసీమ వరమిచ్చినా... ప్రకృతి కరుణించలేదని రైతుల ఆవేదన
-చివరి బాధితునికి సైతం సాయం అందే వరకు పని చేస్తామని సీఎం హామీ



అమరావతి, **నీలగిరి వార్త** : మురసు తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను, వరద నీటితో మునిగిన పొలాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శుక్రవారం బాపట్ల జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. జిల్లెళ్లమూడి నుంచి రేటూరు వరకు నడుచుకుంటూ వెళ్లి రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారు. జిల్లెళ్లమూడి వంతెన వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం అక్కడి నుంచి రేటూరు గ్రామం వరకు కాలినడకన సాగిన ముఖ్యమంత్రి.. దారిపొడవునా రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. మధ్యమధ్యలో పొలాల వద్ద ఆగుతూ రైతులతో ముఖాముఖి మాట్లాడారు. పంట కాలువ గట్లు, పంట బోదెలపై నడుచుకుంటూ వెళ్లి నీట మునిగిన వరి పొలాలను పరిశీలించారు. రైతులు పెట్టిన పెట్టుబడులు, పంట దిగుబడి అంచనాలు, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లెళ్లమూడి వంతెన వద్ద వరద ప్రవాహ ఉద్ధృతిని పరిశీలించిన ముఖ్యమంత్రికి వాగు ఉధృతి కారణంగా చుట్టుపక్కల ప్రాంతాలు నీట మునిగిన తీరును రైతులు, అధికారులు వివరించారు. జిల్లెళ్లమూడి నుంచి రేటూరు వెళ్లే మార్గంలో పలు చోట్ల కోతకు గురైన రహదారిని పరిశీలించారు.


ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా 161 పీజీ సీట్లు మంజూరు

- 2026--27 విద్యా సంవత్సరానికి 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనపు సీట్లు
- 15 వైద్య విభాగాల్లో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం
- 163 సీట్లకు ప్రతిపాదనలు పంపగా 161 సీట్లకు అనుమతి
- 98.77 శాతం ప్రతిపాదనలకు ఆమోదం లభించడం విశేషం
- బోధనా సిబ్బంది నియామకాలు, మౌలిక వసతుల కల్పనతో పెరిగిన సీట్లు
- మెరిట్ విద్యార్థులకు పీజీ వైద్య విద్య మరింత చేరువ
- ఆర్థోపెడిక్స్‌లో 27 సీట్లు మంజూరు
- డీవీఎల్, ఈఎన్‌టీ, పాథాలజీ విభాగాల్లో 16 చొప్పున సీట్లు
- రేడియో డయాగ్నోసిస్‌లో 14 సీట్లు.. పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీలో 12 చొప్పున
- జనరల్ మెడిసిన్, అనస్థీషియాలజీ, ఆప్తాల్మాలజీ, రెస్పిరేటరీ మెడిసిన్‌లో 8 చొప్పున
- ఎమర్జెన్సీ మెడిసిన్, గైనకాలజీ, సైకియాట్రీ, రేడియేషన్ ఆంకాలజీలో 4 చొప్పున
- అత్యవసర చికిత్స, క్యాన్సర్ చికిత్స సహా కీలక వైద్య రంగాలకు నిపుణుల బలం
- 2026--27 పీజీ ప్రవేశాల కౌన్సెలింగ్ ద్వారా సీట్ల భర్తీకి చర్యలు
- డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ వెల్లడి

11 కళాశాలల్లో 15 వైద్య విభాగాల్లో సీట్లకు ఎన్ఎంసీ అనుమతులు

163 సీట్లకు ప్రతిపాదనలు.. 98.77 శాతం సాధన

మెరిట్ విద్యార్థులకు పీజీ వైద్య విద్య మరింత చేరువ



అమరావతి, **నీలగిరి వార్త** రాష్ట్రంలోని 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి 161 కొత్త పీజీ వైద్య సీట్లను జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) మంజూరు చేసింది. మొత్తం 15 స్పెషాలిటీల్లో ఈ సీట్లు వచ్చాయి. ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి 163 సీట్లకు ప్రతిపాదనలు పంపగా ఎన్ఎంసీ 161 సీట్ల (98.77 శాతం)కు అనుమతించింది. కూటమి ప్రభుత్వం సదరు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎన్ఎంసీ మార్గదర్శకాలకు అనుగుణంగా బోధనా సిబ్బంది నియామకాలు, పడకల పెంపు, వైద్య పరికరాలు, మౌలిక వసతులను

మిగతా 2లో

రెండు తుఫాన్లతో తీవ్రంగా నష్టపోయాం


2లో

- మురసు తుఫాన్‌తో ప్రాథమికంగా రూ.1,919.59 కోట్ల నష్టం
- తక్షణ మధ్యంతర ఆర్థిక సాయం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు లేఖ

వంద శాతం విద్యుత్ పునరుద్ధరణే లక్ష్యం

- రెండు తుపానులతో విద్యుత్ శాఖకు రూ.500 కోట్లకుపైగా నష్టం
- మురసు తుపానుతో 7,500కు పైగా స్తంభాలు నేలకూలాయి
- మూడు రాష్ట్రాల నుంచి 3 వేల మందికిపైగా సిబ్బంది సేవలు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్


2లో

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపునకు విస్తృత ఏర్పాట్లు

అమరావతి, రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ రెండవ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈనెల 7 వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 365 లెక్కింపు కేంద్రాల్లో సుమారు 9,062 లెక్కింపు బల్లలపై ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఇందుకోసం 11,002 మంది లెక్కింపు పర్యవేక్షకులు, 28,692 మంది లెక్కింపు సహాయకులు, ఇతర సిబ్బందిని నియమించారని ఎన్నికల కమిషనర్ పునేఠా తెలిపారు.

ఈ ఎన్నికల్లో 77 జెడ్పీటీసీ లు, 2,051 ఎంపీటీసీ లు ఏకగ్రీవం కాగా, మిగిలిన 577 జెడ్పీటీసీ లు, 7,707 ఎంపీటీసీలు 5న పోలింగ్ నిర్వహించారని, మొత్తం పోలింగ్ శాతం 70.72గా నమోదైందని ఆయన తెలిపారు. గత 2021 ఎన్నికల పోలింగ్ శాతం 60.91తో పోలిస్తే 9.81 శాతం పెరుగుదల నమోదైందని వెల్లడించారు.

బూత్ క్యాప్చరింగ్, బ్యాలెట్ పెట్టెల ధ్వంసం వంటి ఘటనల నేపథ్యంలో అనంతపురం, కర్నూలు, శ్రీకాకుళం, మార్కాపురం, పల్నాడు జిల్లాల్లోని ఏడు పోలింగ్ కేంద్రాల్లో 6న రీపోలింగ్ నిర్వహించేందుకు ఆదేశించామని ఈ మేరకు ఆయా జిల్లాల్లో పోలింగ్ ప్రక్రియ కూడా సజావుగా ముగిసిందని తెలిపారు.

ఓట్ల లెక్కింపులో తొలుత పోస్టల్ బ్యాలెట్లను, అనంతరం బ్యాలెట్ పెట్టెల్లోని ఎంపీటీసీ, జెడ్పీటీసీ బ్యాలెట్ పత్రాలను లెక్కిస్తారని తెలిపారు. మొత్తం లెక్కింపు బల్లల్లో 50 శాతం జెడ్పీటీసీ లకు, మిగిలిన 50 శాతం ఎంపీటీసీ లకు కేటాయించారని, ప్రతి బల్లకు ఒక్కో రౌండ్‌లో 1,000 బ్యాలెట్ పత్రాలను లెక్కింపు కోసం అందజేస్తారని ఆయన పేర్కొన్నారు.లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని కేంద్రాల్లో పటిష్టమైన పోలీసు భద్రత, సీసీటీవీ నిఘా ఏర్పాటు చేశామని, ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.

కౌంటింగ్‌కు భారీ పోలీసు బందోబస్తు.....

రాష్ట్ర పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నవంబర్ 5వ తేదీన నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఐజీ బి. రాజకుమారి వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రాష్ట్రవ్యాప్తంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మొత్తం 365 కౌంటింగ్ కేంద్రాల్లో 19,885 మంది పోలీసు సిబ్బందితో మూడు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బందోబస్తు విధుల్లో భాగంగా డీఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు 135 మంది, ఇన్‌స్పెక్టర్లు 572 మంది, సబ్‌ఇన్‌స్పెక్టర్లు 1,412 మంది, అడిషనల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ల నుంచి పోలీసు కానిస్టేబుళ్ల వరకు 14,877 మంది, హోమ్ గార్డ్ లు 2889 మంది కలిపి మొత్తం 19,885 మంది పోలీసులతో కౌంటింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఐజీ తెలిపారు. అదేవిధంగా సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ సర్వెలెన్స్‌తో పాటు పోలీసు సిబ్బంది ధరించే బాడీ వోర్న్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ అన్ని విధాలా సిద్ధంగా ఉందని, ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఐజీ బి. రాజకుమారి కోరారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా 161 పీజీ సీట్లు మంజూరు

కల్పించడం ద్వారా 161 సీట్లు అదనంగా రావడంతో మెరిట్ విద్యార్థులకు పీజీ వైద్య విద్య మరింత చేరువైంది.

ఆర్థోపెడిక్స్‌లో అత్యధికంగా 27 సీట్లు:

వైద్య విభాగాల వారీగా ఆర్థోపెడిక్స్‌లో అత్యధికంగా 27 సీట్లు మంజూరయ్యాయి. చర్మ, సుఖ వ్యాధుల విభాగం (డీవీఎల్), ఈఎన్‌టీ, పాథాలజీ విభాగాల్లో 16 చొప్పున, రేడియో డయాగ్నోసిస్ 14, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ విభాగాల్లో 12 చొప్పున, జనరల్ మెడిసిన్, అనస్థీషియాలజీ, ఆప్తాల్మాలజీ, రెస్పిరేటరీ మెడిసిన్ విభాగాల్లో 8 చొప్పున, ఎమర్జెన్సీ మెడిసిన్, ప్రసూతి, గైనకాలజీ, సైకియాట్రీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాల్లో 4 చొప్పున సీట్లు లభించాయి. ఎమర్జెన్సీ మెడిసిన్, రెస్పిరేటరీ మెడిసిన్, సైకియాట్రీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాల్లో మంజూరైన సీట్లు అత్యవసర చికిత్స, శ్వాసకోశ వ్యాధులు, మానసిక ఆరోగ్యం, క్యాన్సర్ చికిత్స వంటి ప్రాధాన్య రంగాల్లో వైద్య నిపుణుల సంఖ్యను పెంచనున్నాయి. ప్రస్తుతం మంజూరైన 161 సీట్లను 2026--27 విద్యా సంవత్సర పీజీ ప్రవేశాల కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు.

కిందటి విద్యా సంవత్సరంలో 13 ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి మొత్తం 150 పీజీ వైద్య విద్య సీట్ల మంజూరుకు దరఖాస్తులు వెళ్లాయి. వీటి పరిశీలన అనంతరం ఎన్ఎంసి 142 సీట్లను మంజూరు చేసింది.

ఓబీసీ క్రీమీ లేయర్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు



న్యూఢిల్లీ,ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) రిజర్వేషన్లకు సంబంధించి క్రీమీ లేయర్ నిర్ధారణపై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ ఏడాది మార్చి 11న ఇచ్చిన జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్. మాహదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం ఇచ్చిన సంచలన తీర్పుపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. కేంద్రం దాఖలు చేసిన వివరణ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పిచ్చింది. ఈ తాజా తీర్పుతో దేశవ్యాప్తంగా ఉద్యోగులు, అభ్యర్థుల్లో నెలకొన్న తీవ్ర గందరగోళానికి తెరపడింది.

మార్చి 11న ఇచ్చిన తీర్పు వల్ల గతంలో ఎప్పుడో పూర్తయిన నియామకాలు, ఎంపికలు, పదోన్నతులు, సీనియారిటీ జాబితాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని సుప్రీంకోర్టు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్. మాహదేవన్ ధర్మాసనం స్పష్టం చేసింది. పాత నియామకాలను తిరగరాయడానికి ఈ తీర్పును కారణంగా చూపరాదని తేల్చిచెప్పింది. దీంతో ఇప్పటికే ఉద్యోగాలు పొందిన వేలాది మంది ఉద్యోగులకు పూర్తి రక్షణ లభించినట్టయింది. అలాగే వివిధ కోర్టులు, ట్రిబ్యునళ్లలో పెండింగ్‌లో ఉన్న ఇలాంటి కేసులను సంబంధిత న్యాయస్థానాలు వాటి మెరిట్స్ ఆధారంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొంది.

సివిల్ సర్వీసెస్ – 2025 అభ్యర్థులకు కొత్త రూల్స్:

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష-2025 ద్వారా ఎంపికైన 958 మంది అభ్యర్థులకు సర్వీసులు (ఐఏఎస్,ఐపీఎస్ మొదలైనవి) కేటాయించే ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని కోర్టు గుర్తుచేసింది. ఈ కేటాయింపు ప్రక్రియ పెండింగ్‌లో ఉన్నందున, వీరికి మాత్రం తాజా మార్గదర్శకాల ప్రకారమే (క్రీమీ లేయర్ నిర్ణయానికి జీతంతో పాటు హోదాను కూడా పరిగణలోకి తీసుకునే విధానం) ఓబీసీ క్రీమీ లేయర్ నిబంధన వర్తిస్తుందని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

క్రీమీ లేయర్ లెక్కించే విధానంపై స్పష్టత:

ఇకపై క్రీమీ లేయర్‌ను నిర్ణయించేటప్పుడు కేవలం తల్లిదండ్రుల జీతాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకోవడానికి వీల్లేదని కోర్టు పునరుద్ఘాటించింది. జీతంతో పాటు వారు పనిచేసిన ఉద్యోగ హోదా, పోస్ట్ కేటగిరీ కూడా కీలకమని స్పష్టం చేసింది. 1993 నాటి కేంద్ర ప్రభుత్వ ఆఫీస్ మెమోరాండం ప్రకారమే ఇది అమలవ్వాలని పేర్కొంది.

కేంద్ర ప్రభుత్వానికి స్వేచ్ఛ:

ప్రభుత్వ ఉద్యోగాలతో సమానమైన హోదాలను పీఎస్‌యూలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల్లో గుర్తించేందుకు రెండేళ్ల గడువు కావాలని కేంద్రం కోరినప్పటికీ, దానికి నిర్దిష్ట గడువు పెట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇలాంటి విధానపరమైన నిర్ణయాలు, చట్టాల రూపకల్పన పూర్తిగా కేంద్ర ప్రభుత్వం, చట్టసభల పరిధిలోని అంశాలని స్పష్టం చేస్తూ, ఓబీసీ క్రీమీ లేయర్‌పై కొత్త పాలసీని రూపొందించుకునే పూర్తి స్వేచ్ఛ కేంద్రానికి ఉందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.ం

'కూటమి అరాచక పాలనపై ప్రజల తిరుగుబాటు తప్పదు'

అనంతపురం : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను అధికార కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా కాకుండా కేవలం పోలీసుల లాఠీలు, అక్రమ నిర్బంధాలతో పూర్తిగా ప్రహసనంగా మార్చేసిందని వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం అనంతపురంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా బలవంతంగా పత్రాలు లాక్కోవడం, వేసిన నామినేషన్లను అధికారులతో కుమ్మక్కై తిరస్కరించడం, పోలింగ్ ఏజెంట్లను, ముఖ్య నాయకులను రాత్రికి రాత్రే పోలీస్ స్టేషన్లలో నిర్బంధించి ఏకపక్షంగా రిగ్గింగ్‌లకు పాల్పడ్డారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తెలుగుదేశం పార్టీకి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మధ్య జరిగిన ఎన్నిక కాదని, ప్రజల స్వేచ్ఛా హక్కులపై అధికార మదంతో ప్రభుత్వం కాకీ చొక్కాలను అడ్డుపెట్టుకుని చేసిన దాడి అని ఆయన స్పష్టం చేశారు.

నామినేషన్ల అపహరణ.. అధికారులతో తిరస్కరణ..

పెద్ద ఎత్తున అభ్యర్థుల చేతుల్లోంచి నామినేషన్ పత్రాలు బలవంతంగా లాక్కోవడం నీకే చెల్లింది చంద్రబాబూ?. నామినేషన్లను అడ్డుకోవడం ద్వారా మీరు వేలాది స్థానాల్లో ఏకగ్రీవాలు చేసుకుని మీరు అనుకున్న ప్రగతిని సాధించారు. ఇక ధైర్యం చేసి వేసిన నామినేషన్లలో కూడా కనీసం 30 శాతం నామినేషన్లను మీ అనుకూల ఆర్వోలతో స్క్రూటినీలో కావాలని రిజెక్ట్ చేయించారు. వేలాది సంఖ్యలో ఈ విధమైన అక్రమాలకు పాల్పడ్డారు.

అక్రమ కేసులు, బెదిరింపు నోటీసులు

ఎన్నికల కంటే ముందే వైయస్సార్సీపీ నేతలు, కార్యకర్తలపై అడ్డగోలుగా అక్రమ కేసులు బనాయించారు. ప్రచారాల సందర్భంలోనూ తప్పుడు కేసులు పెట్టి, బైండోవర్లకు కట్టుబడి లేరంటూ ఒక్కొక్కరి నుంచి రూ. 2 లక్షలు, రూ. 5 లక్షలు వసూలు చేస్తామని బెదిరింపు నోటీసులు జారీ చేసి భయాందోళనలు సృష్టించారు.

రెండు తుఫాన్లతో తీవ్రంగా నష్టపోయాం

అమరావతి, వరుస తుఫాన్లతో ఆంధ్రప్రదేశ్‌కు భారీ నష్టం వాటిల్లిందని, మురసు తుఫాన్ కారణంగా ప్రాథమికంగా రూ. 1,919.59 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి వివరించారు. తుఫాను నష్టం నుంచి ఉపశమనం కోసం తక్షణం మధ్యంతర ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు లేఖ రాశారు. వారం రోజుల వ్యవధిలోనే రెండు వరుస తుఫాన్ల కారణంగా ఏపీపై తీవ్ర ప్రభావం పడిందని సీఎం పేర్కొన్నారు. భారీ వర్షాలు, తీవ్ర గాలుల కారణంగా విద్యుత్, రహదారుల లాంటి మౌలిక సదుపాయాలు ధ్వంసం అయ్యాయని వివరించారు. అక్టోబరు 27 తేదీన అర్నబ్ తుఫాను వల్ల జరిగిన నష్టం నుంచి రాష్ట్రం కోలుకుంటున్న సమయంలోనే మురసు తుఫాన్ విరుచుకు పడటంతో రైతులు, మత్స్యకారులు ఒకే సీజన్‌లో రెండుసార్లు నష్టపోయారని తెలిపారు. వరద నీరు తగ్గిన తర్వాత నష్టాలపై పూర్తిస్థాయి అంచనాలు నిర్వహించి మరో 15 రోజుల్లో సమగ్ర నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు.

తక్షణ సాయంతో రాష్ట్రానికి ఉపశమనం:

మురసు తుఫాన్ కారణంగా వ్యవసాయ రంగంలో 1,43,122 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, 1,86,063 మంది రైతులు ప్రభావితం అయ్యారని ముఖ్యమంత్రి కేంద్ర హోం మంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి రూ. 874.96 కోట్ల నష్టం వాటిల్లిందని, ఉద్యాన పంటలు 6,504.38 హెక్టార్లలో దెబ్బతినగా, 12,178 మంది రైతులు నష్ట పోయారని తెలిపారు. ఈ రంగానికి రూ. 337.10 కోట్ల నష్టం జరిగిందని వివరించారు. దీంతో పాటు పశుసంవర్ధక, ఆక్వా, గృహ నిర్మాణం, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, విద్య, వైద్యారోగ్య శాఖల్లో తీవ్రంగా నష్టం వాటిల్లిందని కేంద్ర హోం మంత్రికి రాసిన లేఖలో తెలిపారు. ముందస్తు చర్యలు తీసుకోవడంతో కొంత మేర ఆస్తి నష్టాన్ని తగ్గించ గలిగామని వివరించారు. మురసు తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు, మత్స్యకారులు, గృహాలు దెబ్బతిన్న కుటుంబాలు, ఇతర బాధిత వర్గాలను ఆదుకోవడానికి, రాష్ట్రంలో దెబ్బతిన్న అత్యవసర మౌలిక సదుపాయాలు, సేవలను పునరుద్ధరించడానికి కేంద్ర హోం శాఖ తక్షణమే మధ్యంతర ఆర్థిక సాయం మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు కోరారు.

వంద శాతం విద్యుత్ పునరుద్ధరణే లక్ష్యం

అద్దంకి,అర్నబ్, మురసు తుపాన్లతో తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో ప్రతి రైతు, ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భరోసా ఇచ్చారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో శనివారం సాయంత్రానికి 100 శాతం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడమే లక్ష్యంగా పనులు చేపట్టినట్లు తెలిపారు. రెండు తుపాన్ల కారణంగా విద్యుత్ శాఖకు రూ.500 కోట్లకుపైగా నష్టం వాటిల్లిందని వెల్లడించారు. మంత్రి శుక్రవారం అద్దంకి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి తుపాను నష్టాన్ని పరిశీలించారు. జె.పంగులూరు మండలంలోని ముప్పవరం, కొండమంజులూరు, కోటపాడు, జనకవరం, తూర్పు తక్కెళ్లపాడు, అలవలపాడు గ్రామాలతో పాటు కొరిశపాడు మండలంలోని పి.గుడిపాడు, కొరిశపాడు, కుర్రవానిపాలెం, రావినూతల గ్రామాలను సందర్శించారు. అనంతరం సంతనూతలపాడు నియోజకవర్గంలోని నాగులుప్పలపాడు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఆయన వెంట ఉన్నారు.ముప్పవరంలో దెబ్బతిన్న మామిడి తోటలను, కొండమంజులూరులో ధ్వంసమైన నర్సరీని పరిశీలించి రైతులతో మాట్లాడారు. కోటపాడులో కూలిన ఇళ్లు, పశువుల కొట్టాలు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. తూర్పు తక్కెళ్లపాడులో పొలాల్లో పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, దెబ్బతిన్న విద్యుత్ లైన్లను చూశారు. తుపాను నష్టంపై బాధితులను అడిగి తెలుసుకున్నారు.

పొగాకు సహా పలు పంటలకు నష్టం:

తుపాను ప్రభావంతో మొక్కజొన్న, అరటి, బొప్పాయి, ఉసిరి, మామిడి తోటలు దెబ్బతిన్నాయని మంత్రి తెలిపారు. సంతనూతలపాడు, అద్దంకి, ఒంగోలు పరిసర ప్రాంతాల్లో పొగాకు పంటకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. ప్రకాశం జిల్లాలో పొగాకు బ్యార్నీలు కూడా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. రైతుల సమక్షంలోనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పంట నష్టం అంచనాలను వేగంగా పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ నష్టాన్ని నమోదు చేయాలన్నారు. ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా పారదర్శకంగా అంచనాలు రూపొందించాలని స్పష్టం చేశారు.

గుంటూరు, బాపట్ల జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

నల్లమడ వాగు గేట్లు దెబ్బతిన్నాయని, వాటి కారణంగా నీటి నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీఎం దెబ్బతిన్న గేట్లకు మరమ్మతులు చేయించాలని, అవసరమైతే కొత్త గేట్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నల్లమడ డ్రెయిన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. పంట పొలాల్లోకి వరద నీరు చేరకుండా నియంత్రించడంతోపాటు, వరద వచ్చినప్పుడు వచ్చే నీటిని సద్వినియోగం చేసుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

రైతులు పడిన కష్టానికి ఫలితం దక్కేలా పని చేస్తున్నాం:

రేటూరు గ్రామంలో నడుచుకుంటూ వెళ్లిన ముఖ్యమంత్రి... వరద నీటిలో మునిగిపోయిన వరి చేలను పరిశీలించారు. పొలం గట్లపై నడుస్తూనే రైతులతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. పట్టిసీమ ద్వారా సాగునీరు అందడంతో పంటలు సాగు చేశామని, మంచి దిగుబడి వస్తుందని ఆశించిన సమయంలో తుఫాన్ వచ్చి తీవ్రంగా నష్టపరిచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటల కోసం ఎంత



పెట్టుబడి పెట్టారు? పంటల బీమా చేయించుకున్నారా? అనే విషయాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో పంటల బీమా, ప్రభుత్వ ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అండగా నిలుస్తాయని వివరించారు. పంటల బీమాపై రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు పట్టిసీమ ద్వారా సాగునీరు అందించడంతో పంటలు సాగు చేశారని, మంచి దిగుబడులు వచ్చే సమయంలో మురసు తుఫాన్ నష్టాన్ని మిగిల్చిందని చెప్పారు. ప్రభుత్వం ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నష్టాన్ని చాలావరకు నివారించగలిగామని తెలిపారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలపై మురసు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిందన్నారు. తుఫాన్లపై ముందస్తు హెచ్చరికలు వచ్చినప్పుడు ప్రజలు వాటిని తేలిగ్గా తీసుకోవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ముందస్తు చర్యలతో నష్ట నివారణ... వేగంగా పునరుద్ధరణ:

తుఫాన్ల కారణంగా జరిగిన నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేస్తున్నామని, చివరి బాధితుడికి సాయం అందే వరకు ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా రైతులకు నష్టపోయిన పెట్టుబడిలో కొంత మేర ఉపశమనం కలుగుతుందని చెప్పారు. రైతుల పంట నష్టం అంచనాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామని తెలిపారు. రైతులకు అవసరమైన సమాచారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, రైతులకు ఫోన్ల ద్వారా సమాచారం అందుతోందా లేదా...

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన యువ హీరో తేజ సజా

హనుమాన్', 'మిరాయ్' సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న యువ హీరో తేజ సజ్జా. ఈ యువ హీరో త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఇప్పటికే తన పెళ్లి విషయాన్ని స్వయంగా వెల్లడించాడు. ఇప్పుడు ఈ వేడుకకు సంబంధించిన ఆహ్వానాలను అందించే పనిలో ఉన్నాడు. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తన నిశ్చితార్థ ఆహ్వానాన్ని అందించారు. ఈ మేరకు సీఎంని ?కలిసిన ఫొటోలు వైరల్‌గా మారాయి.అయితే తేజ సజ్జా వివాహం పెద్దలు కుదిర్చిన సంబంధమని గతంలోనే స్పష్టం చేశారు. తన తల్లిదండ్రులు చూసిన అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యానని వెల్లడించారు. నవంబర్‌లో నిశ్చితార్థం, డిసెంబర్‌లో వివాహ వేడుక జరగనున్నట్లు తెలిపారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లిని నిర్వహించాలనుకుంటున్నట్లు చెప్పారు.

ఆడి పాడిన విద్యార్థులు..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివేకవర్ధిని కళాశాల విద్యార్థులు శుక్రవారం మందమర్రిలోని శ్రీ కన్వెన్షన్ హాల్ వేదికగా ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఊదరి చంద్రకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులు పెట్టుకున్న కళలను సహకారం చేయాలని అదే విధంగా ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. కార్పొరేటు కళాశాలలకు దీటుగా మెరుగైన సౌకర్యాలతో మంచి విద్యా బోధన అందించడంలో తమ అధ్యాపక సిబ్బంది ముందుందని తెలిపారు. పేరుకు మాత్రమే ప్రవేట్ కళాశాల అని తమ లక్ష్యం పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందించడమే అని స్పష్టం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో మంచి ఫలితాలు సాధించడంలో తమ కళాశాల ముందు నిలిచిందని అందుకు లెక్చరర్లు విద్యార్థుల కృషి వెల్లే సాధ్యమైందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో అధ్యాపక సిబ్బంది ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు..

కామారెడ్డిలో విషాదం


దిష్టి తీసిన వస్తువులు పడేయడానికి వెళ్లి తండ్రి, కూతురు మృతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: మూఢనమ్మకాలు మనుషుల జీవితాలను ఆగం చేస్తున్నాయి. దిష్టితీసిన వస్తువులు చెరువులో పడేసేందుకు వెళ్లిన తండ్రీ కూతుళ్లు విగతజీవులయ్యారు. ఈ విషాద ఘటన కామారెడ్డి మండలం లింగాయిపల్లి సమీపంలోని కొటాల్‌పల్లి చెరువులో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి మండలం లింగాయిపల్లికి చెందిన సోమిశెట్టి రజిత భర్త మల్లేశం రెండు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అప్పటి నుంచి ఇంటి వద్దనే ఉంటున్నాడు. అతనికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో దిష్టి తీయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. అందుకోసం టేక్రియాల్ గ్రామానికి చెందిన రజిత తండ్రి సుంకరి పెద్దనర్సయ్య గురువారం కూతురు ఇంటికి లింగాయిపల్లికి వచ్చాడు. బుధవారం రాత్రి 10గంటల సమయంలో ఇంట్లో మల్లేశంకు దిష్టితీశారు. అనంతరం దిష్టి తీసిన వస్తువులను చెరువులో పడేయడానికి రజిత, ఆమె తండ్రి పెద్ద నర్సయ్య సమీపంలోని కొటాల్‌పల్లి చెరువు వద్దకు వెళ్లారు. చెరువులో దిష్టి పడేస్తున్న క్రమంలో అక్కడ లోతు ఎక్కువగా ఉండటంతో ప్రమాదవశాత్తు ఇద్దరూ చెరువులో పడిపోయారు. ఈ ప్రమాదంలో తండ్రి, కూతురు ఇద్దరూ మృతి చెందారు. శుక్రవారం ఉదయం చెరువులో నుంచి మృతదేహాలను బయటకు తీసిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అల్లుడికి ఆరోగ్యం బాగాలేదని దిష్టి తీయిస్తే ఇద్దరు మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు పారిజాత నరసింహారెడ్డికి పార్టీ శ్రేణుల అభినందనలు, శుభాకాంక్షలు..

మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, ఆల్విన్ కాలనీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ మర్యాదపూర్వక భేటీ..



శేరిలింగంపల్లి.. నీలగిరి వార్త: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డి సి సి) అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి పారిజాత నరసింహారెడ్డి ని మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ , ఆల్విన్ కాలనీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకుని హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పారిజాత నరసింహారెడ్డి ని సంప్రదాయబద్ధంగా శాలువా లతో ఘనంగా సత్కరించి, మొక్కను అందజేసి తమ గౌరవాభిమానాలను చాటుకున్నారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, ఆమె సమర్థవంతమైన నాయకత్వంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేసే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి ఆమె అందించే నాయకత్వం మరిన్ని విజయాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ సీనియర్ నాయకులు బాష్పాక యాదగిరి , బాబ్జి, సాయి లోహిత్, శశి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.కొత్త బాధ్యతల్లో శ్రీమతి పారిజాత నరసింహారెడ్డి గారు మరిన్ని విజయాలు సాధిస్తూ, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి విశేష కృషి చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

నవంబర్ 8న 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహాల్లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించాలి నవంబర్ 8న 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం నుతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల సాకారమైన పేద కుటుంబాల ఇళ్లలో ఈ నెల 8వ తేదీన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నూతనంగా నిర్మించుకున్న ఇళ్లలో దీపాలు వెలిగించి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య దీపావళి వేడుకలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో మంజూరైన 16,163 ఇందిరమ్మ ఇళ్లకు గాను ఇప్పటివరకు 3,768 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. పూర్తయిన ప్రతి ఇంటిలో ఈ వేడుకలు నిర్వహించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వేడుకల నిర్వహణకు ప్రత్యేక సూచనలు – పూర్తయిన ప్రతి ఇందిరమ్మ ఇంటి ముందు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' గుర్తుతో పాటు లబ్ధిదారుని పేరు, ఇంటి సంఖ్య, మంజూరు చేసిన సంవత్సరం, ప్రభుత్వం అందించిన రూ. 5 లక్షల ఆర్థిక సహాయం వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలి.

– లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముందు ప్రమిదలతో దీపాలు వెలిగించి పండుగను జరుపుకోవాలి. ఇందిరమ్మ ఇళ్ల పథకం అనువర్తనం ద్వారా వేడుకలకు సంబంధించిన చిత్రాలు, కుటుంబ సభ్యులతో దిగిన చిత్రాలను నమోదు చేయాలి.

– ప్రతి గ్రామ పంచాయతీ, పురపాలక వార్డు పరిధిలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన నిర్మాణానికి ముందు, నిర్మాణం పూర్తయిన తర్వాత చిత్రాలతో ప్రదర్శన ఫలకాలను ఏర్పాటు చేయాలి. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేయాలి.



సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం

ఈ కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించే సమయంలో చ×అఅతీఎఖఅఅఽశ్రీబ, చమీ×అఅతీ ఖఎఖిత్‌శ్రీశీణవవజూఖజూశ్రీఅ అనే గుర్తింపు పదాలను ఉపయోగించాలని సూచించారు. జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, సొంతింటి కల నెరవేరిన ఆనందాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పంచుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి కోరారు.

కామారెడ్డి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ద్వారా పోక్సో కేసులో నిందితుడికి 15 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు జరిమాన

- తాడ్వాయి పోలీసుల పకడ్బందీ దర్యాప్తు

-- పక్కా సాక్ష్యాధారాలతో నిరూపితమైన నేరం.

- చిన్నారులపై దారుణాలకు తావులేదు

-చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు

- బాధితురాలికి భరోసా - నేరస్తుడికి శిక్ష:

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఫిర్యాదుదారుడి కథనం ప్రకారం 2022 జూన్ 12న కూలిపనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన తండ్రికి, తన 9 ఏళ్ల కుమార్తె కడుపునొప్పితో బాధపడుతూ ఏడుస్తుండటం కనిపించింది. ఎందుకు నొప్పి వస్తుందని అడగగా, బాలిక భయపడుతూ జరిగిన విషయాన్ని బయటపెట్టింది. నిందితుడు మంగళి చిన్న గంగాధర్ (తండ్రి: అంజయ్య) చాక్లెట్ ఆశ చూపి, మాయమాటలు చెప్పి బాలికను తన ఇంటికి తీసుకెళ్లి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిపింది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.చిన్నారిపై జరిగిన ఈ నేరాన్ని పోలీసులు అత్యంత ప్రాధాన్య కేసుగా తీసుకున్నారు. బాధితురాలితో పాటు ఆమె కుటుంబ సభ్యులను, చుట్టుపక్కల వారిని విచారించి, నిందితుడైన మంగళి చిన్న గంగాధర్ (తండ్రి: అంజయ్య, వయస్సు: 49 సంవత్సరాలు) ను అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన అన్ని రకాల సాక్ష్యాధారాలను సేకరించి, పోక్సో చట్టం కింద న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు.కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన జిల్లాలోని ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ కోర్టు (రేప్ అండ్ పోక్సో కేసుల విచారణ కోర్టు) జిల్లా న్యాయమూర్తి శ్రీమతి ముక్తిదా, నిందితుడిపై నేరారోపణలు రుజువైనట్లు నిర్ధారించి, అతనికి 15 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ: చిన్నారులపై దారుణాలకు, అఘాయిత్యాలకు పాల్పడే నేరస్తులకు చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవని ఈ తీర్పు మరోసారి నిరూపించింది. చిన్నారుల భద్రత, రక్షణే మన ప్రథమ ప్రాధాన్యత. నేరాలకు పాల్పడితే చట్టం ముందు ఎంతటి వారైనా తప్పించుకోలేరు. ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరిగేలా పకడ్బందీ దర్యాప్తు చేపట్టి, నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన అప్పటి తాడ్వాయి ఎస్‌హెచ్‌ఓ అంజనేయులు, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ నరేష్, డీఎస్పీ శ్రీనివాసరావు, పోలీసుల తరఫున న్యాయస్థానంలో వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి లక్ష్మీ మనోజ్ఞ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ పండరి, కోర్టు కానిస్టేబుల్ దేవిచంద్ ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



దీపావళి ధమాకా...

కామారెడ్డి పోలీసుల పక్కా నిఘా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

దీపావళి వచ్చిందంటే చాలు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఒకటే హడావుడి! జిల్లా అంతటా ఇళ్లన్నీ దీపాల వెలుగులతో కళకళలాడిపోతాయి. ప్రతి ఒక్కరూ షాపింగ్‌లు, పిండి వంటలు, ఊళ్లకు వెళ్లే ప్రయాణాల హడావుడిలో మునిగిపోతారు. సరిగ్గా మన పండుగ సంతోషం పీక్స్‌లో ఉన్నప్పుడే, మన ప్రమేయం లేకుండా సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చే సైలెంట్ కిలర్స్ కొందరు పొంచి ఉంటారు... వాళ్లే 'కంత్రీ దొంగలు'! ఊళ్లకు వెళ్లే క్రమంలో మనం చేసే చిన్న చిన్న అజాగ్రత్తలను ఆసరాగా చేసుకుని వారే మన ఇంటి యజమానులుగా సీన్ లోకి ఎంట్రీ ఇస్తారు. అందుకే ఈ దీపావళికి మన ఇల్లు ఒక అజేయమైన బాహుబలి కోటలా మారాలి. దొంగలు మన ఇంటి వైపు చూడాలంటేనే వణికిపోయేలా పక్కా మాస్ ప్లానింగ్ ఉండాల్సిందే.

ఇంటి భద్రత విషయానికి వస్తే మొదటగా గుర్తొచ్చేది డోర్ లాకింగ్ సిస్టమ్. "ఒక్కసారి లాక్ పడితే... ఆ తాళం కీ లేకుండా తెరిచే ప్రసక్తే లేదు, ఇలాంటి నాణ్యమైన సెంట్రల్ లాకింగ్ సిస్టమ్‌లు లేదా డిజిటల్ స్మార్ట్ లాక్స్ వేయాలి. ఇక ఇంటి చుట్టూ స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ అయ్యే సీసీ కెమెరాలు అమరిస్తే, మీరు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా మీ ఇంటిని అచ్చట నుండే పర్యవేక్షణ చేయవచ్చు. "ఇంటి ముందు ఎత్తైన బాగములో సీసీ కెమెరా అగుపడేల ఉంటే .... దొంగలకైనా, కంత్రీలకైనా విజువల్స్ పక్కా రికార్డ్ అవుతున్నాయనేల హెచ్చరిక వెళ్లాల్సిందే. ఒకవేళ దొంగలు తెలివితో కరెంట్ సరఫరా ఆపాలనుకున్న కెమెరాలు ఆగకుండా ఇన్వర్టర్ కనెక్షన్ ఉండెలా చూసుకోవాలి. సీసీ కెమెరానే మా ధైర్యం అనే భయం లేని భరోసా రావాలి. అలాగే ఇంట్లో బంగారం, భారీగా నగదు ఉంచకుండా "కోటలోకి వచ్చినా లాకర్ దొరకదు... అంతా సీక్రెట్ లాకర్ మాయాజాలం ఉంది అని అనిపించేలా ముందే బ్యాంక్ లాకర్లలో దాచేయాలి. అన్నిటికంటే ముఖ్యంగా నా ప్లాన్స్ బయటకు చెప్పను... సోషల్ మీడియాలో రీల్స్ పెట్టి విలన్లకు క్లూస్ ఇవ్వను!" అంటూ ఊరెళ్లే విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లు, ఫేస్‌బుక్‌లలో పోస్ట్ చేయకుండా సీక్రెట్‌గా ఉంచడమే మన పక్కా స్కెచ్!

ఇక ఇల్లు సేఫ్‌గా ఉన్నాక మొదలయ్యేది అసలైన 'పటాకుల ధమాకా'! ఆకాశంలో రంగు రంగుల కాంతులు, బాంబుల శబ్దాలు మోగుతున్నప్పుడు సెక్యూరిటీని అస్సలు విస్మరించకూడదు. చేతిలో బాంబులు పట్టుకుని కాల్చే రిస్కీ స్టంట్లు చేయకుండా పక్కా సేఫ్టీతో ఉండి మాస్ పటాకుల ధమాకా పేల్చడమే నిజమైన గేమ్ ఛేంజర్ అని నిరూపించాలి. పటాకులు కాల్చే ప్రదేశంలో ఒక బకెట్ నీళ్లు, ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలి. మన పిల్లల నవ్వు కంటే పెద్ద పండుగ ఏముంది? నిజమే అయితే పెద్దల పర్యవేక్షణలో పొల్లలు పటాకులు పేల్చడమే అసలైన సెలబ్రేషన్. టైట్ కాటన్ దుస్తులు, షూస్ వేసుకోవడం మర్చిపోవద్దు. తలుపులు తెరిచి ఉంచూతాం ఎవరైనా ఇంట్లోకి దూరే అవకాశం ఉన్నది జాగ్రత్తగా ఉండవలెను.

మన కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణ కోసం సిద్ధంగా ఉంటుంది. ఎక్కువ రోజులు ఊరెళ్తుంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వండి. జిల్లా పోలీస్ ట్రాకింగ్‌లో



ఉంటే... ఏ కంత్రీ దొంగ అయినా సీన్/నిఘా నేత్రం నుంచి ఎస్కేప్ అవ్వలేడు. అన్నంత పక్కాగా మన రక్షణ వ్యవస్థ పనిచేస్తోంది. ఏ చిన్న అనుమానం వచ్చినా లేదా అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే 112 నంబర్ కు డయల్ చేయండి. ఈ జాగ్రత్తలన్నీ పాటిస్తూ, అజాగ్రత్త అనే విలన్‌ను పక్కన పెట్టి... ఈ దీపావళిని మీ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, సురక్షితంగా జరుపుకోండి

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కామారెడ్డి జిల్లా ప్రజలందరికీ సురక్షితమైన, సంతోషకరమైన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ దీపావళి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగవేళ బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ప్రమాదాలకు తావులేకుండా సురక్షితంగా జరుపుకోవాలని కోరారు. మీ దీపావళి వెలుగులమయం కావాలి. మీ భద్రతే మా బాధ్యత!

ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపదలో ఇద్దరి రక్తదానం

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త



కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ (ఆపదలో సహాయానికి రా) ఆధ్వర్యంలో ఆపదలో రెండు యూనిట్ల రక్తమవసరం కాగా ఆదుకున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న వ్యక్తికి గుండెకు ఆపరేషన్ నిమిత్తం ఆపదలో రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా సంస్థ సభ్యులు కె.సాయిరాం మరియు జి. భరత్ రక్తదానంతో ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతలను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్. గోపికృష్ణ సభ్యులు కె.ప్రవీణ్, జి. తిరుపతి, ఎం. రవి చందర్, ఎస్. నిఖిల్ తదితరులు అభినందించారు.

ఉచిత కుట్టు మిషన్ తో పాటు సర్టిఫికెట్లు అందజేత

అభయ సంస్థ కోఆర్డినేటర్ ఆరెల్లి అరుణ ప్రభంజనం




కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్ లో స్పేస్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో మహిళలకు నారీ సంకల్ప యోజన పథకం ఉచిత కుట్టు శిక్షణ మరియు బ్యూటిషన్ మెహందీ మగ్గం వర్క్ తరగతులు నిర్వహించారు. అభయ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సుంక బాలచంద్రస్వామి వారి ఆధ్వర్యంలో గత మూడు నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణ తరగతులు నిర్వహించారు . 42 మంది మహిళలకు జర్నీ ఎంక్లేవ్ వారి నిధులతో అభయ సంస్థ కరీంనగర్ లోని రామచంద్రపురం కాలనీలో ఉచిత కుట్టు శిక్షణ తో పాటు సబ్సిడీ కుట్టు మిషన్ సర్టిఫికెట్ అందజేశారు. వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేస్తున్న మా సంస్థ కరీంనగర్లో ఇప్పటివరకు 13 బ్రాంచ్ లు కుట్టు శిక్షణ కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, భక్తి టీవీ యాంకర్ మరియు మైత్రి టీవీ న్యూస్ రీడర్ రాధిక, అభయ సంస్థ కోఆర్డినేటర్ ఆ రెల్లి అరుణ ప్రభంజనం, ట్రైనర్ శోభన, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కోటిలింగేశ్వర ఆలయ నిర్మాణాన్ని సందర్శించిన తొగుట పీఠాధిపతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డు కల్కి నగర్ కాలనీలో గల కోటిలింగేశ్వర ఆలయ నిర్మాణాన్ని అభయాంజనేయ స్వామి వారిని శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామిజి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పీఠాధిపతి మాధవనంద సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ మచ్చేందర్ తన సొంత ఖర్చులతో స్థలాన్ని కొని కోటి లింగేశ్వర ఆలయాన్ని నిర్మిస్తున్నందున వారికి సాక్షాత్తు కాశీ విశ్వనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసే ధైర్యం కాశి విశ్వేశ్వర స్వామి ఆశీస్సులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మచ్చేందర్ కుటుంబ సభ్యులు, వివిధ ఆలయాల బ్రాహ్మణ అర్చకులు పాల్గొన్నారు.

బీజేపీ రంగారెడ్డి జిల్లా వికలాంగుల కన్వీనర్‌గా పరనంది నాగులు కి ఘన సన్మానం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..



మసీద్ బండలోని శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ వికలాంగుల కన్వీనర్‌గా నియమితు లైన పరనంది నాగులు ని శేరిలింగంపల్లి బిజెపి నాయకులు రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా బీజేపీ నాయకులు జాజిరావు శ్రీధర్ జన్మదిన వేడుకలు నిర్వహించి, శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, సారా రాము , మరియు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అధికారులకు బాధితులు ఫిర్యాదు..!

గ్రామ సర్పంచితో పాటు ఆరుగురిపై ఆరోపణలు – తనకు సమాచారం ఇవ్వకుండా హార్వెస్టర్‌తో పంట కోత

క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తాం: సీఐ





కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త కరీంనగర్: వ్యవసాయ భూమిలో చేతికొచ్చిన పంటను తనకు తెలియకుండా హార్వెస్టర్‌తో కోసుకెళ్లారని ఆరోపిస్తూ ఓ మహిళ రూరల్ పోలీసులను ఆశ్రయించింది. గ్రామ సర్పంచితో పాటు మరో ఐదుగురిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కోట పూర్ణ కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు, చేసింది.ఫిర్యాదు వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామానికి చెందిన కోట పూర్ణ (38)కు కరీంనగర్ జిల్లా చెర్లబూత్కూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్లు 45/బి, 46/ఎ/2లో 110 గుంటల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమి ఆమె కుమారుడు కోట రాంచరణ్ పేరుతో పట్టాదారు పాసుపుస్తకంలో నమోదై ఉంది. రెండు నెలల క్రితం కూర శ్రీనివాస్‌రెడ్డి నుంచి ఈ భూమిని కొనుగోలు చేసినట్లు ఆమె పేర్కొంది.

అనుమతి లేకుండా పంట కోత

ఈ నెల 4వ తేదీ రాత్రి చెర్లబూత్కూర్ గ్రామ సర్పంచి నరేశ్‌రెడ్డితో పాటు బుర్ర నారాయణ, పవన్‌కళ్యాణ్, పల్లె మణెమ్మ, కూర రాజిరెడ్డి, పల్లె సాగర్ తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ భూమిలోని పంటను హార్వెస్టర్‌తో కోసుకెళ్లారని పూర్ణ ఆరోపించింది. తమ భూమికి దారి లేకపోయినా ఇతరుల భూమిలో నుంచి లోపలికి ప్రవేశించి పంటను కోసినట్లు ఫిర్యాదు లో పేర్కొంది.

సర్పంచి చెప్పడంతోనే కోశానన్న హార్వెస్టర్ యజమాని

పంట కోత విషయమై హార్వెస్టర్ యజమాని సాయిని శంకర్‌ను పిర్యాదు దారు ప్రశ్నించగా, సర్పంచ్ నరేశ్‌రెడ్డి కోసుకురమ్మని చెప్పడంతోనే పంట కోసినట్లు తెలిపాడని పూర్ణ పేర్కొంది. తనకు రావాల్సిన పంటను అన్యాయంగా కోసుకెళ్లిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరింది.

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం: ककరీంనగర్ రూరల్ సీఐ

ఈ ఘటనపై రూరల్ టౌన్ సీఐని వివరణ కోరగా.. పోలీసు సిబ్బందిని ఘటనాస్థలానికి పంపించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిస్తామని తెలిపారు. వాస్తవాలు తెలుసుకున్న అనంతరం బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

వెయ్యి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు - మంత్రి గడ్డం వివేకానంద





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : మందమర్రి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో బి వన్ క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ టీ.రాజలింగు, జిల్లా డి.సి.సి. అధ్యక్షుడు రఘునాథ్ ల కలిసి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేకానంద మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను ఆలస్యం చేయకుండా 2 రోజులలోగా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులకు సకాలంలో అందించాలని అధికారులకు సూచించారు. నిరుపేదల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే రెండు లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, రానున్న రెండు సంవత్సరాలలో మరో రెండు లక్షల ఇండ్లను కలుపుకొని ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. మందమర్రి ప్రాంతం ఏజెన్సీ స్వభావం కలిగి ఉన్నందున సమస్య పరిష్కారానికి సింగరేణి సంస్థ సిఎండి తో చర్చించి సింగరేణికి చెందిన భూమిని సేకరించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ భూమిలో సుమారు ఒక వెయ్యి ఇండ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఆర్.టి.సి. బస్సులలో ఉచిత ప్రయాణం, గృహాలకు రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు సుమారు ఐదు వేల రూపాయల వరకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. మహిళల సంక్షేమం, పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతుల మెరుగుదలే ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. మందమర్రిలో 7 కోట్ల రూపాయలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు మంజూరు లభించిందని, పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గం లోని సోమనపల్లిలో సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఒకే ప్రాంగణంలో విద్య, వసతి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేలా ఈ పాఠశాలను నిర్మించడం జరుగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఈ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. మందమర్రిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా అనువైన స్థలాన్ని పరిశీలించామని, వచ్చే ఏడాది మార్చి లోపు మంజూరు పొందేలా ప్రయత్నించి, నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రి ఏర్పాటుతో స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, వైద్య అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం తగ్గుతుందని తెలిపారు. మందమర్రి మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో సి.సి. రోడ్లు, మురుగునీటి వ్యవస్థలను అభివృద్ధి చేసేందుకు పనులు చేపట్టామని, రానున్న 3 నుంచి 4 నెలలలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటింటికీ త్రాగునీరు అందించేందుకు సుమారు 30 కోట్ల రూపాయలతో ఇందిరా వాటర్ స్కీమ్, అమృత్ వాటర్ స్కీమ్ అమలు చేయడం జరుగుతుందని, పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యలు తీరుతాయని తెలిపారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీరు, విద్యుత్ వినియోగం లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొదుపు పాటించాలని కోరారు. రైతులు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి లభ్యతను బట్టి పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని, నీటి అవసరం ఎక్కువగా ఉండే వరి సాగు విషయంలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును సుమారు 38 వేల కోట్ల రూపాయలతో ప్రతిపాదించి, ఇప్పటివరకు 11 వేల కోట్ల రూపాయల పనులు పూర్తయ్యాయని తెలిపారు. మందమర్రి ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం కొత్త మైన్ ఏర్పాటు చేయడంతో పాటు, ఎ.టి.సి. శిక్షణ కేంద్రం ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, జర్మన్ భాషలో శిక్షణ కల్పిస్తూ యువతకు విదేశాలలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 68 మంది అర్హులైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పనులు చేపట్టడం జరుగుతుందని, కోటపల్లి మండలంలో నూతన ఎస్.సి. వసతి గృహం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు గదుల నిర్మాణానికి సుమారు 1.60 కోట్ల రూపాయలతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రామకృష్ణాపూర్‌లో సింగరేణి సంస్థ సహకారంతో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మందమర్రి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. మందమర్రి, భీమారం, జైపూర్ మండలాల్లో విద్యార్థుల నమోదు శాతం 10 శాతానికి పైగా పెరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయిందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకం క్రింద మందమర్రిలో త్రాగునీటి పైప్‌లైన్ పనులు, క్యాతనపల్లిలో 2 నీటి ట్యాంకులు, పైప్‌లైన్ పనులు, చెన్నూర్ లో 3 నీటి ట్యాంకుల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రహదారులు, త్రాగునీరు, డ్రైనేజీ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మహిళా భవనాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో మరో ముందడుగు..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త .. మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చొరవ సహకారం తో శుక్రవారం రోజు నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో నడిగడ్డ తండాలోని రోడ్ నంబర్ 8లో ఉన్న మొట్టమొదటి బోరును మరమ్మతులు చేయించి, తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. దీంతో బోరు ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించబడి తండా ప్రజలకు నీటి సౌకర్యం కల్పించబడింది.ప్రజల అవసరాలను గుర్తించి బోరు మరమ్మతులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే మా కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ అధ్యక్షులుసభవత్ హన్మ నాయక్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సభ్యులు, అబ్రహం,సోమేశ్ కుమార్,ఈశ్వర్, ఇస్లావత్ లక్ష్మణ్,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

యాసంగి సీజన్లో రైతులు వరి కి బదులుగా ఆరు తడి పంటలను సాగు చేయాలి

: మండల వ్యవసాయ అధికారి ఆర్ కిషోర్ నాయక్



నీలగిరివార్త /నవంబర్ 6/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్ ఈ యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని వేములపల్లి మండల వ్యవసాయ అధికారి ఆర్.కిషోర్ నాయక్ సూచించారు. గురువారం మండలంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల వల్ల రానున్న రోజుల్లో తలెత్తే నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, తక్కువ వర్షపాతం మరియు భూగర్భ జల మట్టాలు పడిపోతుండడం వల్ల యాసంగిలో వరి సాగు చేపట్టవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.వరి విత్తనాలను విక్రయించరాదని డీలర్లకు స్పష్టం చేశారు. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ దిగుబడినిచ్చే పెసర, మినుము, అలసందలు, శెనగ, నువ్వులు వంటి ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. రైతులకు అవగాహన రైతులు వరి కోతల అనంతరం వరి కొయ్యలను కాల్చకూడదని, దాని వల్ల మట్టిలో ఉండే సూక్ష్మజీవులు చనిపోయి పోషకాలు మొక్కకు అందకుండా ఉంటుందని, మిత్ర పురుగులు కూడా చనిపోతాయని మరియు పర్యావరణ కాలుష్యంతో పాటు భూసారం తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు. ఎవరైనా వరి కొయ్యలను ఫైన్ వేయబడుతుందని హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఈ విషయం పై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారులతో పాటు, వ్యవసాయ విస్తరణ అధికారులు షఫీ, రమేష్, స్నేహలత పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితులకి జరిమాన కౌన్సిలింగ్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
గురువారం శుక్రవారం రెండు రోజులు స్థానిక అదాలత్ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వరంగల్ పరిధి వర్ధన్నపేట, సంగేమ్, గీసుగొండ ఎనమాముల, రాయపర్తి వివిద పోలీస్ స్టేషన్ పరిధి ఇటీవల వివిధ కేసులు డ్రంకన్ డ్రైవ్, పెట్టి కేసుల్లో 44 మంది, మరియు నిషేదిత గేమింగ్ మూడు ముక్కలాట పాల్పడిన 8 మంది, నిందితులను స్పెషల్ సెకండ్ క్లాస్ కోర్ట్ ఎక్సయిజ్ వరంగల్ మేజిస్ట్రేట్ దాస్యం.రంగనాధ స్వామి గారి ముందు వేరు వేరు గా హాజరు పరచగ నేరం ఒప్పుకోవడం మళ్ళీ మళ్ళీ తప్పు చేయమని ఒప్పుకోవడం, పబ్లిక్ స్థలాల్లో మద్యం సేవించిన నిందితులను, డ్రంకన్ డ్రైవ్ లో మద్యం సేవించిన వారికి, గెమింగ్ యాక్ట్ లో నిషేధత ముడుముక్కలాట ఆడిన వారికీ వివిధ కేసుల్లో విచారణ చేసి కౌన్సిలింగ్ ఇచ్చి మరొక్క సారి దొరికితే శిక్ష కఠినంగా ఉంటుందని న్యాయాధికారి రంగనాధస్వామి హెచ్చరిక చేశారు, నిందితులు అందరూ కూడా నేరాలు పునరావృతము కాకుండ తప్పు చేయమని ఒప్పుకొని కోర్ట్ లో అపరాధ రుసుము చెల్లించినారు పెట్టి, కేసులు, గేమింగ్, మధ్యము సేవించిన వారికీ మొత్తానికి 31,000 చెల్లించారు, పోలిస్ సిబ్బంది రాయపర్తి పరిధి బండారి శ్యామ్,పరకాల. రవి, యర.రాజు వర్ధన్న పేట, యానామాముల పరిధి బాబు, కార్తీక్ సంగేమ్, నాగభూషణం, కుమార్, గీసుగొండ, చార్జీ షీట్ తొ హజరుపరిచారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ కు నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలి



కరీంనగర్ ప్రతినిది నీలగిరి వార్త
తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ హుజురాబాద్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భారత ప్రభాకర్, చీకట్ల సమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ జేఏసీకి ఇచ్చిన ఒప్పంద హామీ ప్రకారం సెప్టెంబర్ 2026 వరకు పి ఆర్ సి నివేదికను తెప్పించుకొని, నూతన పి ఆర్ సి ని ప్రకటించాల్సినప్పటికీ ఇప్పటివరకు కనీసం నివేదికను తెప్పించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు ఏమాత్రం తాత్సారం చేయకుండా, నూతన పి ఆర్ సి నివేదికను వెంటనే తెప్పించుకొని నూతన పి ఆర్ సి ఫిట్మెంటును కనీసము 50 శాతానికి తగ్గకుండా ప్రకటిస్తూ నూతన పిఆర్సిని జూలై , 2023 నుండి తక్షణమే అమలు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈహెచ్ఎస్ అమలు కొరకై తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల నుండి 1.5 శాతం కాంట్రిబ్యూషన్ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని నెలలుగా వసూలు చేస్తున్నప్పటికీ నూతన ఈ హెచ్ ఎస్ పూర్తిగా అమలు గాక అనారోగ్యానికి గురి అయినఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్స్ ప్రాణాలు బలి కావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండించినారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కు ఈహెచ్ఎస్ పూర్తిస్థాయిలో అమలు జరుగునట్లు తక్షణ చర్యలు తీసుకొని వారి ప్రాణాలు బలికాకుండా చూడవలసిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని నొక్కి చెప్పినారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ తమ పెన్షనరీ పెండింగ్ బకాయిల గురించి ఆందోళన చెంది, మరణానికి గురి కాకుండా, తక్షణమే పెన్షనర్స్ పెండింగ్ బొకాయిలను ఏక మొత్తంగా మంజూరి చేస్తూ, ఉద్యోగ ,ఉపాధ్యాయ, పెన్షనర్స్ సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆవేదనతో డిమాండ్ చేసినారు.

ఖనిజ రంగంలో సింగరేణి ముందుకు వెళ్తుంది - సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : హైదరాబాద్ అమెరికన్ కాన్సులేట్ కు చెందిన పొలిటికల్ మరియు ఎకనామిక్ చీఫ్ మెరెడిత్ మెజ్లర్ సారథ్యంలోని ఉన్నత స్థాయి అధికారుల బృందం శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థతో పలు వ్యాపార సంబంధ అంశాలు, అవకాశాల పై ఇరు పక్షాలు సుదీర్ఘంగా చర్చించారు. మైనింగ్ రంగంలో అపార అనుభవం గల సింగరేణి సంస్థ కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించిందని, ఇప్పటికే పలు దేశాలతో ఉమ్మడి భాగస్వామ్యం, సాంకేతిక సహకారంపై చర్చిస్తోం దని సంస్థ చైర్మన్ వివరించారు. దీనిపై అమెరికన్ బృందం స్పందిస్తూ తమ దేశంలో కీలక ఖనిజ రంగంలో ఉన్న పలు సంస్థలతో కలిసి పని చేయడానికి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సింగరేణి సంస్థ ఇటీవల కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన జియో సైన్స్ ల్యాబొరేటరీలో ఉన్న సౌకర్యాలు, ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ లో దాగి ఉన్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ వంటి అంశాలపై కూడా అమెరికన్ బృందం ఆసక్తి చూపించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రోత్సాహం, సహకారంతో సింగరేణి కీలక ఖనిజ రంగంలో ముందుకు వెళ్తోందని సీ ఎండీ పేర్కొన్నారు. కీలక ఖనిజ రంగంలో విదేశీ పెట్టుబడులను, సాంకేతిక మరియు పరిశోధన సంస్థల భాగస్వామ్యాన్ని సింగరేణి సంస్థ కోరుతోందని వివరించారు. అమెరికాలో పలు సంస్థలు ఇటువంటి ఆసక్తిని కలిగి ఉన్నాయని కాన్సులేట్ సభ్యులు తెలియజేశారు ఏప్రిల్ లో అమెరికాలో జరిగే కీలక ఖనిజ సదస్సులో పాల్గొనాలని సింగరేణి సంస్థను ఆహ్వానించారు. నేటి ఆధునిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో డాటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను శోధిస్తున్నామని, తెలంగాణలో సింగరేణి ప్రాంతంలో కూడా వీటి ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని అమెరికన్ ప్రతినిధులు తెలిపారు. మూతపడిన ఓపెన్ కాస్ట్ గనులను సద్వినియోగం చేసేందుకు సింగరేణి పలు ప్రాంతాల్లో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, డాటా సెంటర్లకు పీక్ అవర్స్ లో నిరంతరాయ విద్యుత్ అందించటం కోసం ఈ ప్లాంట్ లు ఉపయోగప డతాయని సింగరేణి అధికారులు వివరించారు. తగిన పెట్టుబడి, భాగస్వామ్యంతో ఈ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అలాగే సమీపంలో గోదావరి నది నుండి కూడా నీటిని వినియోగించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే పలు అమెరికన్ కంపెనీలు డాటా సెంటర్ లు ఏర్పాటు చేశాయని, మరికొన్ని కంపెనీలు కూడా వీటి ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని, తెలంగాణ ప్రాంతంలో ఉన్న సౌకర్యాలు వీటి ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్లు అమెరికన్ కాన్సులేట్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ అమెరికన్ బృందాన్ని సింగరేణి గనులను మరియు జియో సైన్స్ ల్యాబ్ ను సందర్శించాలని ఆహ్వానించారు.
ఈ సమావేశంలో అమెరికన్ కాన్సులేట్ బృందానికి చెందిన పొలిటికల్ మరియు ఎకనామిక్ చీఫ్ మెరెడిత్ మెజ్లర్, పొలిటికల్ మరియు ఎకనామిక్ స్పెషలిస్ట్ లు శ్రీమలి కరి, శిబా త్రిపాఠి, కమర్షియల్ స్పెషలిస్ట్ సునేల్ కుమ్మర్, సింగరేణి సంస్థ తరఫున చైర్మన్ తో పాటు డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ మరియు కోఆర్డినేషన్ టి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ బిజినెస్ డెవలప్ మెంట్ కె. రామదాసు, జనరల్ మేనేజర్ ఎక్స్ ప్లోరేషన్ పంకజ్ కులశ్రేష్ట, జనరల్ మేనేజర్ పవర్ ప్రాజెక్ట్స్ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ మేరకు సింగరేణిలో 1,135 మందిని జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ చేసినట్లు సింగరేణి యాజమాన్యం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి క్రమబద్ధీకరణ అమలు జరుగుతుందని పేర్కొన్నారు. దాదాపు రెండు నుంచి మూడు సంవత్సరాలకు పైగా వేచి చూస్తున్న కార్మికులకు ఇది గొప్ప శుభవార్తగా తెలిపారు. 2025 డిసెంబర్ 31వ తేదీ నాటికన్నా ముందు ఉద్యోగంలో చేరి బదిలీ వర్కర్ లేదా జనరల్ అసిస్టెంట్ ట్రైనీలుగా పని చేస్తున్న కార్మికులకు ఇది వర్తిస్తుందని తెలిపారు. 2025 డిసెంబర్ 31 వ తేదీ మరియు అంతకుముందు ఏ క్యాలెండర్ సంవత్సరంలోనైనా సరే భూగర్భ విభాగంలో పనిచేసిన వారైతే 190 పని దినాలు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా బయట విభాగాల్లో పనిచేసిన వారైతే 240 పని దినాలు పూర్తి చేసి ఉన్నవారికి మాత్రమే ఈ అవకాశం వర్తిస్తుందని స్పష్టం చేశారు. సంస్థ చైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశం పై జనరల్ మేనేజర్ (పర్సనల్) ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ పర్సనల్ మేనేజ్మెంట్ విభాగం ఈ సర్కులర్ ను విడుదల చేసింది. అన్ని ఏరియాలలో పనిచేస్తున్న అర్హుల జాబితాలను ఈ నెల 23వ తేదీ లోగా సమర్పించాలని ఏరియా జీఎంలను యాజమాన్యం కోరింది. అర్హుల జాబితాలోని ఉద్యోగులను 2026 సెప్టెంబర్ 1వ తేదీ నుండి క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపింది. ఎటువంటి గైర్హాజరు లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించిన బదిలీ వర్కర్ లు లేదా జనరల్ అసిస్టెంట్ ట్రైనీలను జనరల్ అసిస్టెంట్ లుగా క్రమబద్ధీకరణ పొందుతారని, ఇదేవిధంగా ఇతరులు కూడా ప్రతి దినం విధులకు హాజరైతే మంచి ఉత్పాదకత పెరగడంతో పాటు కంపెనీ సంక్షేమ ఫలాలు మరిన్ని అందుకోవడానికి అవకాశం ఉంటుందని యాజమాన్యం తెలియజే సింది. ఇప్పటివరకు జనరల్ అసిస్టెంట్ లుగా క్రమబద్ధీకరణ పొందిన అనేకమంది
ఉద్యోగులు ఆ తర్వాత జరిగిన అంతర్గత పదోన్నతులు మరియు నియామకాల ప్రక్రియలో తమ ఉద్యోగ అర్హతలకు అవకాశం ఉన్న ఉద్యోగాలను, పదోన్నతులను పొందారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని యాజమాన్యం పేర్కొంది. గైర్హాజరు లేకుండా పని చేస్తే క్రమబద్ధీకరణ పదోన్నతులు లభిస్తాయని, విధులకు గైర్హాజరయితే ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందనికనుక సింగరేణి అందించే మంచి అవకాశాలను అందుకోవాలని, ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని సంస్థ చైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క క్రమబద్ధీకరణ పొందనున్న కార్మికులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ వస్తోందని, సింగరేణి అభివృద్ధికి మరియు విస్తరణకు ఉద్యోగులు క్రమశిక్షణతో పనిచేస్తూ సహకరించాలని కోరారు.

హామీలకే పరిమితమైన ఉద్యోగ నోటిఫికేషన్లు!

నిధుల కొరతతో కుంటుపడిన గ్రామాల అభివృద్ధి ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం వీడాలి : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



గట్టుప్పల్: నీలగిరి వార్తా ప్రతినిధి నవంబర్ 6 ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకపోవడం నిరుద్యోగ యువతను నిరాశకు గురిచేస్తోందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రభుత్వ పనితీరు, ప్రజా సమస్యలపై గళమెత్తారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు గ్రహణం పట్టిందని, చేసిన పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. డబుల్ రోడ్ల నిర్మాణాలు సైతం నిధుల కొరతతో అసంపూర్తిగా మిగిలిపోతున్నాయని, పెండింగ్ బిల్లులు విడుదల చేసి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

?మునుగోడు ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. రైతులకు అవసరమైన సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. శివన్నగూడెం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తే మునుగోడు ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని పేర్కొన్నారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో పోలీస్ సిబ్బంది కొరతను తీర్చడంతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.కొత్తగా ఏర్పడిన గట్టుప్పల్ మండలానికి ఇప్పటికీ పూర్తిస్థాయి ప్రభుత్వ కార్యాలయ భవనాలు లేకపోవడం పాలనా పరంగా ఇబ్బందులకు దారితీస్తోందని అన్నారు. వెంటనే సొంత భవనాలు మంజూరు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేశారు.

?సమావేశంలో తహశీల్దార్ రాములు, స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్, ఎంపీడీఓ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ సీపీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మల్లికాంబ మనోవికాస కేంద్రం విద్యార్థులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన 15 మంది ప్రత్యేక విద్యార్థులు కేంద్రం వ్యవస్థాపకురాలు రామలీల, ఈసీ మెంబర్ కల్యాణ్‌తో శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారుచేసిన ప్రమిదలను సీపీకి బహూకరించారు. విద్యార్థుల ఆప్యాయతకు, వారి చేతులతో తయారుచేసిన ప్రమిదలను చూసి సీపీ పిల్లలను మెచ్చుకున్నారు. అనంతరం సి పి గారు విద్యార్థులతో కొద్దిసేపు ఆప్యాయంగా ముచ్చటించి, వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏ.హెచ్.టి.యు ఇన్స్పెక్టర్ రమేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నరకాసుర వధ ఉత్సవ కరపత్రాల ఆవిష్కరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.రంగశాయిపేటలో నిర్వహించనున్న శ్రీ నరకాసుర వధ ఉత్సవాల సందర్భంగా ఉత్సవానికి సంబంధించిన కరపత్రాలను గురువారం ఉదయం 10:00 గంటలకు మహంకాళి దేవాలయ ప్రాంగణంలో కరపత్రాల ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి నరకాసుర వధ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు శెంకేషి వెంకటేశ్వర్లు , మాట్లాడుతూ చెడుపై మంచి విజయానికి సంకేతం ఈ నరకాసుర వద రేపు జరగబోయే నరక చతుర్దశి సందర్భంగా కార్యక్రమాన్ని రేపు సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తామని రంగసాయిపేట లో ఉన్న మేధావులు పెద్దలు మహిళలు అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు కుల సంఘాలు హాజరయ్యి ఈ యొక్క నరకాసుర వలన విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా నరకాసుర వధ ఉత్సవం యొక్క విశిష్టతను, పండుగ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగిందిఈ కార్యక్రమంలో అధ్యక్షులు పూసల కిరణ్ , ప్రధాన కార్యదర్శి మండల హరీష్ కుమార్, కోశాధికారి కెంచ నరేష్, ఉపాధ్యక్షులు బక్కి వంశీ, కన్నబోయిన కుమార్ యాదవ్ ముఖ్య సలహాదారులు శంకేసి రాజేష్, దామెరకొండ సదానందం, కత్తి ఎల్లా గౌడ్ , శంకేషి సుధాకర్, శంకేషి గణేష్, కార్యనిర్వహర్ కార్యదర్శులు బజ్జురు విష్ణు, బుచ్చిబాబు రావుల చిన్ని పాలకుర్తి సుమన్ కార్యదర్శులు రావుల రాజు మాడిశెట్టి సతీష్, చిగిరి పూర్ణచందర్ మండల శివరాం, రాగి శ్రీకాంత్, బొల్లికొండ వినయ్ మరియు , స్థానిక పెద్దలు, యువకులు భక్తులు హాజరయ్యారు

రైతు మేళాను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండలం హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా నవంబర్ 7 నుండి 9 వరకు నిర్వహించే రైతు మేళా ఏర్పాట్లను అధికారులతో కలిసి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారని ఇందులో భాగంగ మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించడంతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన భవనాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటరని ఆయన తెలిపారు. రైతు మేళాకు విచ్చేసే రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

రైతు మేళాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా త్రాగునీరు, భోజన వసతి కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

నవంబర్ 7న


ముఖ్యమంత్రి దుద్యాల మండలం హకీంపేట చేరుకుని అక్కడ నిర్వహిస్తున్న మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించి రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శిస్తారని కలెక్టర్ తెలిపారు. రైతు మేళా సందర్భంగా 7500 పైగా రైతులు పాల్గొననున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిర్వహించే ముఖాముఖిలో పాల్గొని ఎల్ నినో ప్రభావంపై రైతుల అభిప్రాయాలను ముఖ్య మంత్రి తెలుసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

నవంబర్ 8న

ఉదయం ముఖ్యమంత్రి హకీంపేట చేరుకుని 7500 మంది స్వయం సహాయక సంఘాల మహిళలతో జరిగే సమావేశంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. 9వ తేదీన ముఖ్యమంత్రి కొడంగల్ నివాసం నుంచి హకీంపేటకు చేరుకుని రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సభకు 10 జిల్లాల నుండి దాదాపు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రైతు మేళా సందర్భంగా వ్యవసాయ అనుబంధ శాఖలైన వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమలు, పశు సంవర్ధక , మత్స్య శాఖ ల ద్వారా ఏర్పాటు చేసే స్టాళ్ల ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ సాగు, రైతులకు అధిక దిగుబడి పంటలపై అవగాహనతో పాటు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ పర్యటనలో జడ్పీ సీఈఓ సుధీర్ , కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

స్వేచ్ఛా వాణిజ్యంతో రైతుకు తీవ్ర నష్టం!?

15న, నల్లగొండలో బహిరంగ సభను జయప్రదం చేయండి: బండ శ్రీశైలం



గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి,నవంబర్ 6: ?స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పేరుతో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశీయ రైతాంగానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు.శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో చాపల మారయ్య అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశీ వ్యవసాయ ఉత్పత్తులను ఎలాంటి సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవడం వల్ల దేశంలో పంటలు పండించే రైతులు దివాలా తీసే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిందని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.ఈ నెల 15 నుంచి 18 వరకు నల్లగొండ ఎన్జీ కళాశాలలో అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 15న జరిగే బహిరంగ సభకు మునుగోడు నియోజ కవర్గం నుంచి వేలాది మందిని తరలించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సభకు ముందు రెడ్ షర్ట్, రెడ్ శారీ కవాతుతో పాటు కోలాటాలు, డప్పు ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఈ నెల 14 నుంచి 16 వరకు నల్లగొండ పెద్దగడియారం సెంటర్‌లోని పాత ఆర్‌అండ్‌బీ ఐబీ స్థలంలో ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు, నూతన వంగడాలు, వ్యవసాయ పరికరాలతో అగ్రిషో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు, మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, అచ్చిన శ్రీనివాస్, వల్లూరు శ్రీశైలం, ముస్కు బుచ్చిరెడ్డి, నరసింహ, పడసబోయిన యాదగిరి, టేకుమట్ల కృష్ణ, బండారి కృష్ణయ్య, పుల్లయ్య, చిక్కుల సైదులు, మల్గే శివ, బండ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు

వరంగల్ సీపీ ఎన్.శ్వేత, ఐపీఎస్ హెచ్చరిక.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. విద్యార్థుల భద్రతలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు.స్కూల్ యాజమాన్యాలు ప్రతిరోజూ డ్రైవర్లకు మద్యం పరీక్షలు నిర్వహించాలి.విద్యార్థుల భద్రత పట్ల పాఠశాల యాజమాన్యాలు, స్కూల్ బస్సులు, వ్యాన్లు నడిపే డ్రైవర్లు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు.విధి నిర్వహణ లో మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్కూల్ యాజమాన్యాలు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షల కోసం బ్రీత్ అనలైజర్ పరికరాలను కొనుగోలు చేసి, ప్రతిరోజూ విధులకు హాజరయ్యే డ్రైవర్లకు మద్యం పరీక్షలు నిర్వహించిన తర్వాతే బస్సులు, వ్యాన్లు నడిపేందుకు అనుమతించాలని సీపీ సూచించారు. అదేవిధంగా డ్రైవర్ల అర్హతలు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల ఫిట్‌నెస్‌పై కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభువు ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఏసిపి టి.సత్యనారాయణ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీసులు గురువారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 14 మంది డ్రైవర్లు పట్టుబడగా, వారిలో ఒకరు అధిక మోతాదులో మద్యం సేవించి ప్రైవేట్ స్కూల్ బస్సు నడుపుతూ పట్టుబడ్డారు. అతడిని కోర్టులో హాజరుపరచగా, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డి ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. దీంతో అతడిని పరకాల సబ్ జైలుకు తరలించారు. మిగతా వారికి ఫైన్ విధించారు.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఆరుగురు మైనర్లను జువైనల్ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి ఎం.డి. ఫరియా ఒకరోజు జువైనల్ హోంకు పంపాలని ఆదేశించారు.మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులు, వాహన యజమానులపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి డ్రైవింగ్ లైసెన్సుల రద్దుకు చర్యలు చేపడతామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

విద్యార్థుల ప్రాణాల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. డ్రైవర్ల నిర్లక్ష్యం, పాఠశాల యాజమాన్యాల బాధ్యతారాహిత్యంపై కఠిన చర్యలు తప్పవని, అలాగే మైనర్లకు వాహనాలు నడుపుటకు ఇచ్చిన ఎడల వారి తల్లిదండ్రుల పైన చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని సీపీ హెచ్చరించారు.

ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితులను

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

చిన్నపిల్లల వార్డులో కనీస వైద్య సదుపాయాలు కల్పించాలి వెంటిలేటర్లు ఆక్సిజన్ పరికరాలు ఇంక్యుబేటర్ల సంఖ్య పెంచాలి.

చిన్నారుల వైద్య పరీక్షల నివేదికలు సకాలంలో అందించాలి.

సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శుక్రవారం వరంగల్‌లోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతున్న ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి కుమార్తె సయ్యదా అలీజా ఖాద్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారి సయ్యదా అలీజా ఖాద్రి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఎంజీఎం ఆసుపత్రిలోని చిన్నపిల్లల వార్డును సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు మౌలిక సదుపాయాలు పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. రోగులు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితులు ఎంజీఎం ఆసుపత్రిలో నెలకొనడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లల వార్డులో సరిపడా వైద్య పరికరాలు పూర్తిస్థాయి వెంటిలేటర్ సదుపాయాలు లేకపోవడం అత్యవసర సమయాల్లో చిన్నారులకు ఆక్సిజన్ అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసర వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అన్నారు. చిన్నపిల్లల వార్డులో అవసరమైన వెంటిలేటర్లు ఆక్సిజన్ పరికరాలు ఇంక్యుబేటర్ల సంఖ్యను తక్షణమే పెంచాలని వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.చిన్నారులకు నిర్వహించే రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షల నివేదికలను సకాలంలో అందించి చికిత్సలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు రోగులకు అవసరమైన మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఎంజీఎం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి స్వయంగా తీసుకెళ్తానని ఆసుపత్రి అభివృద్ధికి చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతానని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఎంజీఎం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి గన్నారపు రమేష్ అక్క పెళ్లి రమేష్ సంఘీ ఎలేందర్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల శరత్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏకాంబ్ర చారి రాచర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది .

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం.

సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన.

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి .



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, నడి కూడా, ఆత్మకూరు , దామెర, సంగెం, గీసుకొండ మండలాలు,15, 16,17వ డివిజన్ లకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 53 మంది లబ్ధిదారులకు 53లక్షల6148 వేల రూ విలువగల కళ్యాణ లక్ష్మి 221 మంది లబ్ధిదారులకు 77లక్షల 35 వేల రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా 6841 మందికి 47కోట్ల 94 లక్షల 56వేల 510 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామన్నారు.పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,మహాలక్ష్మి ,గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానం బొమ్మల గుడిలో.

నవంబర్ దివి 10- 11- 2026 నుంచి డిసెంబర్ 8 -12- 2026 వరకు.

వైభవంగా కార్తీక మాస మహోత్సవ పూజలు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
మొదటి సోమవారం 16- 11- 2026 రోజున ఉదయం 4గంటల నుంచి 6 గంటల వరకు మహన్యాస ఏక రుద్రాభిషేకం ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు నిత్యభిషేక అర్చన కార్యక్రమం 11 గంటల 30 నిమిషాలకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించబడును. సాయంత్రం 6 గంటలకు స్వామివారికి అభిషేకం అనంతరం అలంకరణ కార్యక్రమం ఆకాశదీపం. గో ప్రదర్శన పల్లవి సేవ ఘనంగా నిర్వహించబడితే అని ఆలయ అభివృద్ధి కమిటీ 6అధ్యక్షులు మో గిలిశెట్టి అనిల్ కుమార్ తెలియజేశారు. దేవి 24- 11- 2026 రోజున కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయం మొత్తం దీపోత్సవ కార్యక్రమం సాయంత్రం ఏడు గంటలకు జ్వాలతోరణం ఘనంగా నిర్వహించబడును . మరియు 2వ సోమవారం 23- 11- 2026 రోజున శివునికి అభిషేకానంతరం అన్నపూర్ణ కార్యక్రమం నిర్వహించబడును. మరియు 30 -11-2026 లక్ష బిల్వార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడతాయి. నాలుగో సోమవారం దీని ఏడు 12 2026 రోజున స్వామివారి కి అభిషేకానంతరం ఉసిరి చెట్టు పూజ సామాజిక వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సోమవారం సాయంత్రం ఆకాశదీపం అనంతరం గోమాత ప్రదర్శన పల్లవి సేవ నిర్వహించబడతారని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అనిల్ కుమార్ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీధర్ ఆలయ ప్రధానార్చకులు కాపర్తి శంకర్ శర్మ ధర్మకర్త ఆకుల నరేష్ మాజీ చైర్మన్లు కొమ్మిని రాజేందర్ గోనె రాంప్రసాద్, కొండూరు శివప్రసాద్, బైరిశెట్టి మల్లేశం, మేడిది మధుసూద, కోదాటి శ్యాంసుందర్, పోవుడాల కమటం రాజేష్ ,నాగపురి అశోక్ గౌడ్ ,పూజ టు అజయ్ గౌడ్, నాగిలిశెట్టి సంజీవరావు ,రాఘవ, మోడం రాజశేఖర్, పంచనగిరి లవన్, కస్తూరి వంశీ. సకినాల రంజిత్, బత్తిని రంజిత్, వంగరి సురేష్, బొమ్మల శ్వేత, నాగమణి ,ఆలయ క్లాక్ సరిత ఆలయం ఇంచార్జ్ పుప్పాల సంజు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోడ పత్రిక ఆవిష్కరణ చేయబడినది.

రంగ సాయి పేట శ్రీ భవాని శంకర శివాలయంలో

ఈనెల 16న శివాలయంలో లక్ష రుద్రాక్ష పూజ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.కార్తీకమాసం సందర్భంగా నగరంలోని రంగశాయిపేట మేరవాడలో గల శ్రీ భవాని శంకర శివాలయంలో ఈనెల 16న మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, లక్ష రుద్రాక్ష పూజను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొల్లూరి యోగానంద్ తెలిపారు. గురువారం ఆలయంలో రుద్రాక్ష పూజకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొల్లూరి యోగానంద్ మాట్లాడుతూ కాశీ పుణ్యక్షేత్రం నుంచి లక్ష రుద్రాక్షలను తీసుకువచ్చి మొట్ట మొదటిసారిగా శివాలయంలో విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏకముఖ రుద్రాక్ష మొదలుకొని 11 ముఖాలు కలిగిన రుద్రాక్షల వరకు ఈ పూజలో వినియోగిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 16వ తేదీ నుంచి మొదలుకొని డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు రుద్రాభిషేకాలు, దీపోత్సవాలు, అన్న పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమం అనంతరం అట్టి రుద్రాక్షలను మాలలుగా తయారుచేసి భక్తులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా సమకూరిన ధనాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు. ప్రత్యేకంగా కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములు దీక్ష స్వీకరిస్తారని, వారు కూడా పవిత్రమైన రుద్రాక్షలను ధరించేటువంటి అవకాశం ఉంటుందని తెలిపారు. కావున లక్ష రుద్రాక్ష పూజలో పాల్గొనే దంపతులు కమిటీ వారిని సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని యోగానంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద మనోహర్, పొడిశెట్టి నరసింహ ప్రసాద్, రాగి బ్రహ్మానంద చారి, శ్రీపాద హరిప్రసాద్, పొడిశెట్టి శ్రీనివాస్, రఘు, వసం కుమారస్వామి, రాగి శ్రీకాంత్, బేల క్రాంతి సుందర్, గీసగోని సామ్రాజ్, ఎలుగు దినేష్, పెండ్యాల భరత్, నలివెల రంజిత్, శ్రీపాద ప్రణయ్, చిట్ల రాజేష్, రావుల రాజు, ఆలయ అర్చకులు కొలనుపాక శివప్రసాద్ అయ్యగారు, సేవకులు శారద, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

నేరస్థులకు శిక్షలు పడేలా సమర్థవంతమైన ప్రాసిక్యూషన్

ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి సీపీ అభినందనలు.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. నిందితులకు శిక్షలు పడేలా సమర్థవంతంగా పనిచేసిన కోర్టు కానిస్టేబుళ్లు, పీపీలు, పోలీసు సిబ్బందికి బహుమతులు, నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు.వివిధ కేసుల్లో నిందితులకు న్యాయస్థానాల ద్వారా రెండు సంవత్సరాలు అంతకంటే ఎక్కువ కాలం శిక్షలు పడేలా సమర్థవంతంగా విధులు నిర్వహించిన కోర్టు కానిస్టేబుళ్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీలు), పోలీసు అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్, శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మొత్తం (46) మంది అడికారులకు నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.రివార్డులు పొందినవారిలో డిప్యూటీ డైరెక్టర్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సి.రాము, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.వెంకట రమణ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు పి.రాజేశ్వరి, ఎం.కిరణ్ కుమార్, కె.రాధా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.మురళీధర్ రావు, భరోసా సెంటర్ లైజనింగ్ ఆఫీసర్ సిహెచ్. నీరజ ఉన్నారు. అలాగే పర్యవేక్షణ అధికారులు ఎసిపి డేవిడ్ రాజు, ఇన్స్పెక్టర్ లు కొమ్మూరి శ్రీనివాసరావు, పి.దామోదర్ రెడ్డి, ఎస్సై హరికృష్ణ, లైజనింగ్ అధికారులు ఎ.ఎస్సై లు శోభారాణి, కె.పరమేశ్వరి, అసిస్టెంట్ లిజనింగ్ ఆఫీసర్స్ లు హెడ్ కానిస్టేబుల్ ఎ.కుమారస్వామి, ఎండి.సలాలుద్దీన్ అక్తర్, పోలీస్ కానిస్టేబుల్ లు మల్లేష్, ప్రతాప్, రమేష్, అసిస్టెంట్ కోర్టు మానిటరింగ్ ఆఫీసర్(కానిస్టేబుల్) కె.నాగరాజు.మిగతా అదికారులు ఏసీపీ కె.గిరికుమార్, డిఎస్పిలు జె.శివరామయ్య, పి.సదయ్య, సిఐలు డి.మల్లేష్, పి. మల్లేష్, కె.శ్రీధర్ రావు, ఎస్సైలు ఎమ్.భరత్ కుమార్, ఎమ్. సురేష్, టి. ప్రశాంత్ బాబు, గాలిబ్ షరీఫ్,కోర్టు డ్యూటి అధికారులు డి.శ్రీనివాస్, ఎ. యాదగిరి, బి. రమేష్, ఎమ్.చందర్, ఎండి. సర్దార్ అలీ, ఎండి. తస్లిమ్, టి. రవికుమార్, సి హెచ్ రాజు, ఎల్. రాజు, ఎస్.రాజు, బి.స్వామి నాయక్, సి హెచ్ సాయి కిరణ్, ఎమ్. కార్తీక్ , ప్రాసెస్ డ్యూటి అదికారులు ఎమ్, రమేష్, డి. సదానంధం, జె.శేకర్, ఇ.బాబు, ఇ.సదయ్య, ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. కేసుల దర్యాప్తుతో పాటు న్యాయస్థానాల్లో పటిష్టమైన సాక్ష్యాధారాలను సమర్పించడం, సాక్షుల సమన్వయం, ప్రాసిక్యూషన్‌తో సమర్థవంతంగా సమన్వయం చేసుకోవడం ద్వారా నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని సూచించారు. నేరస్థులకు శిక్షలు పడినప్పుడే బాధితులకు న్యాయం జరగడంతో పాటు నేరస్థుల్లో చట్టంపై భయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిపిలు అంకిత్ కుమార్, ధార కవిత, రాజమహేంద్ర నాయక్ లు పాల్గొన్నారు.

అతని చేతిలో దారుణంగా మోసపోయా: రెజీనా



తెలుగు, తమిళ చిత్రాల్లో హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ రెజీనా కసాండ్రా. తాజాగా ఈ నటి తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను వెల్లడించారు. గతంలో ప్రేమలో ఎదురైన చేదు అనుభవాలు, ఆ సమయంలో పడిన మానసిక వేదన గురించి మాట్లాడారు.

'2020లో నా ప్రేమ బ్రేకప్ అయింది. ఆ బంధంలో నేను దారుణంగా మోసపోయా. నమ్మిన మనిషే వెన్నుపోటు పొడవడంతో నా మనసు ముక్కలైంది' అని రెజీనా పేర్కొన్నారు. ఆ బాధ నుంచి బయటపడటానికి చాలా కాలం పట్టిందని, ఆ సమయంలో తనకు ఎదురైన మానసిక వేదనను మాటల్లో చెప్పలేనని తెలిపారు.

ప్రేమించుకోవడం నేర్చుకున్నా.. 'నా సమయాన్ని, నా ఆలోచనలను నాకోసమే కేటాయించుకోవాలని నిర్ణయించుకున్నాను. సరిగ్గా అదే సమయంలో కరోనా లాక్‌డౌన్ మొదలైంది. ఆ సమయం నాకు ఒక విధంగా వరంగా మారింది. బయటి ప్రపంచానికి దూరంగా ఉంటూ నన్ను నేను ప్రేమించుకోవడం నేర్చుకున్నాను. ఆ రోజుల్లో నాకు నేను ఇచ్చుకున్న ధైర్యమే ఈ రోజు నన్ను ఈ స్థాయి ప్రశాంతతకు చేర్చింది' అని రెజీనా వివరించారు.

కెరీర్‌లో కొత్త ప్రయోగాలు.. తెలుగులో 'శివ మనసులో శృతి', 'రొటీన్ లవ్ స్టోరీ', 'సుబ్రహ్మణ్యం ఫర్ సేల్', 'ఎవరు' వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన రెజీనా.. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల అజిత్ నటించిన తమిళ చిత్రం 'విదాముయర్చి'లో ప్రతినాయిక పాత్రలో కనిపించి మెప్పించారు. హీరోయిన్‌గా అలరించిన రెజీనా.. ఇప్పుడు ప్రతినాయిక పాత్రలతోనూ తన నటనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. అలా ఈ రోజు విడుదలైన నయనతార 'మహాశక్తి' మూవీలోనూ నెగిటివ్ రోల్‌లో ప్రేక్షకులను మెప్పించారు.

సినిమా న్యూస్

రామాయణం'పై డైరెక్టర్ శంకర్ ప్రశంసల వర్షం

తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'రామాయణం' చిత్రంపై సినీ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికే డైరెక్టర్ రాజమౌళి, మహేశ్‌బాబు, సందీప్ రెడ్డి వంగా, విజయ్‌దేవరకొండ వంటి ప్రముఖులు ప్రశంసలు కురిపించగా ఇప్పుడీ జాబితాలోకి ప్రముఖ దర్శకుడు శంకర్ చేరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ప్రస్తుతం సినీ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.గొప్ప అనుభూతిని కలిగిస్తున్నాయి

'భారతీయ సినిమాలో ఇలాంటి విజువల్స్‌ను ఇప్పటివరకు చూడలేదు. నమిత్ మల్హోత్రా, నితేశ్ తివారీ భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు చేసిన ప్రయత్నాన్ని అభినందిస్తున్నాను. అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్, గొప్ప నిర్మాణ విలువలు, మంచి రూపకల్పన, ఏఆర్ రెహమాన్, హన్స్ జిమ్మర్ అందించిన సంగీతం, భారీ సౌండ్ ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగిస్తున్నాయి' అని శంకర్ పేర్కొన్నారు.ఇక ఈ సినిమాలో యశ్ నటనపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. 'ప్రతి ఫ్రేమ్‌లో యశ్‌ను చూడటం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన ఎంతో ప్రేమించదగిన విలన్‌గా కనిపించారు. అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు' అంటూ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. రణబీర్ కపూర్, సాయిపల్లవికి శుభాకాంక్షలు తెలిపారుకాగా రణబీర్ కపూర్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'రామాయణ'. ఈ సినిమాకి నితేశ్ తివారీ దర్శకత్వం వహించారు. నమిత్ మల్హోత్రా నిర్మించిన ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించారు.



భారతీయుడు రాలిగా గర్విస్తున్నా..

నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన పౌరాణిక చిత్రం 'రామాయణ' నవంబరు 6న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుంది. అయితే ఈ సినిమాలో శూర్పణఖ కీలక పాత్రలో నటించిన ప్రముఖ నటి రకుల్ ప్రీత్‌సింగ్ తాజాగా తన అనుభవాలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు.భారతీయుల సంస్కృతికి ప్రతీక అయిన రామాయణ గాథను ఇంత భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో వెండితెరపై ఆవిష్కరించడం తన జీవితంలో మరువలేని అద్భుతమైన అనుభూతినిచ్చిందని రకుల్ పేర్కొన్నారు. ఈ గొప్ప ప్రాజెక్ట్‌ను తెరకెక్కించేందుకు కృషి చేసిన నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితేశ్ తివారీలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అద్భుతమైన సినిమాను అందించాలనే వారి తపన తనకెంతో స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు.



'రామాయణ'పై మహేష్ బాబు ప్రశంసలు..

సూపర్ స్టార్ మహేష్ బాబు తాజాగా 'రామాయణం' సినిమాపై ప్రశంసల వర్షం కురిపించారు. రణబీర్ కపూర్, సాయి పల్లవి, యశ్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కించిన ఈ భారీ పౌరాణిక చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి స్పందనను సొంతం చేసుకుంది. ముఖ్యంగా సినిమాలోని విజువల్స్, నటీనటుల అభినయం, భారీ నిర్మాణ విలువలపై సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇప్పటికే దర్శకులు ఎస్.ఎస్. రాజమౌళి, అట్లీ వంటి పలువురు ఈ చిత్రాన్ని మెచ్చుకోగా.. తాజాగా మహేష్ బాబు కూడా తన అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. 'రామాయణ' పార్ట్-1 సినిమా చూసిన మహేష్ బాబు.. చిత్ర బృందాన్ని అభినందిస్తూ ప్రత్యేకంగా పోస్ట్ చేశారు. చిన్నప్పటి నుంచి వింటూ పెరిగిన పురాణ గాథను ఇంత అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

రణబీర్ కపూర్, యశ్, సాయి పల్లవిల నటన అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇంత భారీ స్థాయిలో సినిమాను నిర్మించడానికి కృషి చేసిన నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితీష్ తివారీలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. 'రామాయణ' చిత్ర బృందం మొత్తం అభినందనలకు అర్హులని మహేష్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే మహేష్ బాబు చేసిన ఈ పోస్ట్ ఇప్పుడు ఆయన తదుపరి చిత్రం 'వారణాసి' గురించి కూడా చర్చకు దారితీసింది. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు నటిస్తున్న ఈ భారీ చిత్రం సోషియో ఫాంటసీ, టైమ్ ట్రావెల్, మైథలాజికల్ అంశాల కలయికతో రూపొందుతోంది. ఇందులో రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ అత్యంత కీలకంగా ఉండనుంది.ఈ చిత్రంలో మహేష్ బాబు తొలిసారిగా శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నారు. దాదాపు 20 నిమిషాల పాటు సాగే రామాయణ ఘట్టం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని ప్రచారం జరుగుతోంది. రాముడి పాత్ర కోసం మహేష్ ప్రత్యేకంగా సిద్ధమవుతున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. మహేష్ బాబును శ్రీరాముడి పాత్రలో చూపించేందుకు రాజమౌళి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తోంది. లుక్ టెస్ట్ సమయంలో మహేష్‌ను రాముడి గెటప్‌లో చూసి తాను ఆశ్చర్యపోయానని గతంలో రాజమౌళి వెల్లడించారు. దీంతో 'వారణాసి'లో మహేష్ రాముడి అవతారంలో ఎలా కనిపిస్తారనే ఆసక్తి అభిమానుల్లో మరింత పెరిగింది.ఇక 'రామాయణం' సినిమాలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో, మహేష్ బాబు రాముడి పాత్రలో ఎలా మెప్పిస్తారనే చర్చ మొదలైంది. ఇద్దరు స్టార్ హీరోలు ఒకే



ట్రెండింగ్‌లో 'రామాయణం' మండోదరి..



టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ భారీ పౌరాణిక చిత్రం 'రామాయణం' తో బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు. నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె రావణాసురుడి భార్య మండోదరి పాత్రలో నటించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఇక సినిమా విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో కాజల్ అందం, అభినయం గురించిన చర్చలే ప్రధానంగా ట్రెండింగ్‌లో నిలిచాయి.పెళ్లి మరియు సెకండ్ ఇన్నింగ్స్ తర్వాత కూడా కాజల్ తన గ్లామర్ ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. రాణి మండోదరి పాత్రలో ఆమె రాజసం ఉట్టిపడేలా కనిపిస్తూ, వెండితెరపై ఒక ప్రత్యేకమైన ముద్ర వేశారు.

అప్పట్లో 'మగధీర' చిత్రంలో యువరాణిగా ప్రేక్షకులను అలరించిన కాజల్, ఈ పౌరాణిక చిత్రంలో మరింత పరిపక్వతతో కూడిన నటనను ప్రదర్శించి ప్రశంసలు అందుకుంటున్నారు. కాజల్ స్క్రీన్ ప్రజెన్స్ మరియు ఆమె పాత్ర ప్రాధాన్యతపై సినిమా విడుదల తర్వాత పెద్ద ఎత్తున చర్చ జరిగింది.ప్రభావితం చేసే అత్యంత కీలకమైన పాత్రలో ఆమె ఒదిగిపోయిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.